# విద్యార్థి సమాజ సేవలో శ్రీ పద్మావతి హైస్కూలు యాజమాన్యం

**- నిరుపేద విద్యార్థులకు స్కూల్ ఫీజులు ఉచితం**
**- వరుసగా మూడో సంవత్సరం సంచలన నిర్ణయం**




**ఆత్మకూరు, జూన్03, ప్రభాతవార్త:** శ్రీ పద్మావతి హైస్కూలు యాజమాన్యం సంచలన నిర్ణయంతో నిరుపేద ఆనాథ విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు ముందడగు వేసింది, నిరుపేద ఆనాథ విద్యార్థినీ, విద్యార్థులు సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ పద్మావతి హైస్కూలు డైరెక్టర్ పి.ఆశ తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్య వ్యాపారంగా మారింది, వివిద రకాల ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేల రూపాయాలు వసూలు చేస్తున్నారు. ఇందుకు బిన్నంగా పద్మావతి హైస్కూలు ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటి వరకు ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎవరు తీసుకొని నిర్ణయం తీసుకొని నిరుపేద అనాథ విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ పలువురికి స్పూర్తిగా నిలుస్తోందన్నారు. ఇతర ప్రవేట్ పాఠశాలల నుంచి శ్రీ పద్మావతి హైస్కూలులో 2025-2026 విద్యా సంవత్సరానికి చేరే విద్యార్థులకు ఎలాంటి ఆడ్మిషన్ ఫీజు వసూలు చేయడం లేదన్నారు. ఆహ్లాదకరమైన వాతవరణం, విశాలవంతమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోదన అందిస్తున్నామన్నారు. పది ఫలితాలలో ప్రతి ఇద్దరిలో ఒకరికి 500లకు పైగా మార్కులు సాధించారు. అష్రఫ్ 570, రుక్సాన 562, మదిపా 562 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారన్నారు. సామాజిక దృక్పథంతో నిరుపేద అనాథ విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. గత మూడు సంవత్సరాలలో 75మందికి పైగా నిరుపేద అనాథ విద్యార్థులకు ఉచిత విద్యా అందిస్తున్నట్లు తెలిపారు.

## హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ నుంచి నేలతలమరి చెరువుకు సాగునీరు అందించేందుకు చర్యలు

**- స్థలాన్ని పరిశీలించిన అధికారులు, టీడీపీ నాయకులు**



**దేవనకొండ, జూన్03, ప్రభాతవార్త:** మండలంలోని హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ నుంచి నేలతలమరి చెరువుకు సాగునీరు అందించడం కోసం టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ సర్పంచ్ నాగరాజుగౌడ్, ఇరిగేషన్ ఏఈ సోమన్న, గ్రామ ప్రజలతో కలిసి మంగళవారం స్థల పరిశీలన చేశారు. సాగునీరు వచ్చేలా తొందరలోనే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఏఈ సోమన్న చొరవతో పనులు చేపడతామని వారు చెప్పారు.

## బదిలీ అయిన హెల్త్‌అసిస్టెంట్‌కు ఘన సన్మానం



**వెల్దుర్తి, జూన్3, ప్రభాతవార్త:** మండలంలోని గోవర్ధనగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహిస్తున్న హెల్త్‌అసిస్టెంట్ నాగన్న ఎన్‌విబిసిడిపి తరపున కర్నూలు మలేరియా కార్యాలయానికి బదిలీ అయ్యారు. దీంతో మంగళవారం ఆయనను డాక్టర్లు. శ్రీధర్‌రెడ్డి, నవీన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది శాలువ, పూలమాల, మొమెంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ బాగ్యలక్ష్మీ, సూపర్‌వైజర్ నాగలక్ష్మీ, సిహెచ్‌ఓ, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి పాతబస్టాండ్‌లో గుండెపోటుతో మృతిచెందిన వివాహిత మహిళ



**వెల్దుర్తి, జూన్3, ప్రభాతవార్త:** వెల్దుర్తి పాతబస్టాండ్‌లో మంగళవారం మండలంలోని బోగోలు గ్రామానికి చెందిన వివాహిత మహిళ(50) ఉన్నపళంగా కుప్పకూలి గుండెపోటుకు గురై మృతిచెందింది. అయితే కుటుంబసభ్యులు ఆమెను వెల్దుర్తి సిహెచ్‌సికి తరలించారు. అక్కడ సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్. సోమశంకరవరప్రసాద్ వైద్యపరీక్షలు చేసి అప్పటికే మరణించినట్లు కుటుంబసభ్యులతో అన్నారు. అయినను ఆమెను బ్రతికించేందుకు సిపిఆర్ చేశారు. ఫలితం లేకుండా పోయింది. ఆమె గుండెపోటు కారణంగా మరణించినట్లు ఆయన తెలిపారు.

## వికసిత కృషి సంకల్ప అభియాన్

**- వెల్దుర్తి, రామళ్లకోట గ్రామాల రైతులకు వివిధ పంటలపై అవగాహన..**




**వెల్దుర్తి, జూన్3, ప్రభాతవార్త :** వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం మండలంలోని రామళ్లకోట, వెల్దుర్తి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి (ఏఓ)ఆర్. అక్బర్‌బాష అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖరీఫ్‌సీజన్‌లో సాగుచేస్తున్న రైతులకు వివిధ పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించారు. శనగ, కంది, వేరుశనగపంటలపై సమగ్ర పంటల యాజమాన్య పద్దతులపై ప్రధానశాస్త్రవేత్త డాక్టర్. పి. సుజాతమ్మ వివరించారు. ప్రత్తిపంటలో రసంపీల్చే పురుగులు, గులాబీరంగు పురుగు యొక్క సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి శాస్త్రవేత్త డాక్టర్. కె. అశోక్‌కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. రామళ్లకోట గ్రామంలో పచ్చిమిర్చిపంటపై ఆశించిన రసం పీల్చేపురుగుల యాజమాన్యం పద్దతులు, మెలుకువలు గురించి వివరించడం జరిగింది. భూసార పరీక్షల అనుసారంగా ఎరువులు వాడి పంటలలో సమతుల్య పోషక యజమాన్యాన్ని పాటించి మంచి దిగుబడులు సాధించాలని కోరారు. యఫ్. యన్. యస్(ఎఫ్ఎన్ఎస్)పథకం కింద రాయితీపై పురుగు మందులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఏడిఏ ఏ. మోహన్‌విజయ్‌కుమార్, కర్నూలు జిల్లా ఎరువాక కేంద్రం, ప్రధానశాస్త్రవేత్త డాక్టర్. పి. సుజాతమ్మ, నంద్యాల (ఆర్ఏఆర్ఎస్ )సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్. అశోక్‌కుమార్, మండల వ్యవసాయాధికారి ఆర్. అక్బర్‌బాష, కెవికె బనవాసి శాస్త్రవేత్తలు డాక్టర్ . చందన, రైతుసేవాకేంద్రం సిబ్బంది సాంబశివుడు, ప్రమీల, ప్రణీత, లింగన్న, స్వరూప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలేటి స్వామి చరిత్ర..!



**బేతంచెర్ల జూన్03, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని బేతంచెర్ల మద్దిలేటి స్వామి యొక్క చరిత్ర ఎంతో ప్రతిష్టమైనదని ఆలయ పూజారి శాస్త్రి తెలియజేశారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి, కదిరి లక్ష్మీనరసింహస్వామిగా పిలువబడుతుంది. లక్ష్మీదేవి పాచికలు ఆడుతూ ఒకానొక సందర్భంగా లక్ష్మీదేవి ఆ పాచికలు ఆటలో గెలుపొందడంతో అక్కడ స్వామి వారిని అవహేళనగా మాట్లాడడంతో స్వామి వారు ఎర్రమల, నల్లమల కొండలకు రావడం జరుగుతుంది. వచ్చిన తర్వాత లక్ష్మీనరసింహస్వామికి అత్యంత ముఖ్య మిత్రుడు, యాగంటి ఈశ్వరుడు, యాగంటి ఈశ్వరి దగ్గరికి లక్ష్మీనరసింహస్వామి కోపంతో వస్తున్నటువంటి సందర్బంలో, యాగంటి ఈశ్వరుడు చూసి మా మిత్రుడు ఇంత కోపంతో ఎందుకు వస్తున్నాడని, భార్యాభర్తలు ఇద్దరు ఇంటి నుంచి బయటకు వచ్చి, మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి కోపాన్ని తగ్గించి, కాళ్ల కడుక్కోమని స్వామి వారికి నీరు ఇచ్చి శాంత పరచడం జరిగింది. ఎందుకు స్వామి ఇంత కోపంగా వచ్చారు మీ సమస్య ఏంటి అని లక్ష్మీ నరసింహ స్వామిని యాగంటి ఈశ్వరుడు అడిగి తెలుసుకున్నారు. నా భార్యతో చిన్న విషయంలో గొడవపడి నేను ఇక్కడికి వచ్చినాను. నేను ఎరమల కొండల్లో ఉందామని అనుకుంటున్నానని లక్ష్మీనరసింహస్వామి తెలియజేశారు. యాగంటి ఈశ్వరుడు, పార్వతి దేవి ఇద్దరు కలిసి వచ్చి, ఎర్రమల కొండల్లో స్వామివారికి స్థలం కేటాయించి ఇక్కడ ప్రజలందరికీ దర్శనం ఇవ్వడం జరుగుతుంది. అలా యాగంటి ఈశ్వరుడు కోరిక మేరకు ఉమా మహేశ్వర స్వామి వారు మద్దిలేరు కాలువ పక్కన వున్న ఆలయ ప్రదేశంలోకి వచ్చారు అని పూజారి గారు తెలిపారు ఇంకో కథనం కూడా చెప్పుతారు మద్దిలేరు కాలువ నుండి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న మొక్షపట్టణం ను కన్నప్ప దొర వారు పాలిస్తుంటారు. కన్నప్ప దొర ప్రతి శనివారం అడవికి వెళ్ళేవారు. అలా అడవిలో వెళుతున్నప్పుడు అతనికి ఒక ఉడుము ప్రకాశిస్తూ కనిపిస్తుంది. అప్పుడు కన్నప్ప దొర ఆ ఉడుముని పట్టుకోవాలని తన సైనికులను ఆదేశించారు. ఆ సైనికులు అనేక మార్గాలో పట్టుకోవడానికి ప్రయత్నించి విఫలం అవుతారు. చివరికి ఆ ఉడుము కోమలి అని పిలవబడే పుట్ట ప్రవేశిస్తుంది. అప్పుడు ఆ సైనికులు పుట్టను త్రవ్విస్తారు కానీ ఉడుము కనబడదు. కన్నప్ప దొర తిరిగి తన రాజ్యానికి చేరుకుంటారు. అదే రోజు రాత్రి స్వామి వారు రాజు యొక్క కలలో కనిపించి, ప్రొద్దున నీకు ఉడుములా కనిపించి పుట్టలోకి ప్రవేశించింది నేనే అని వెల్లడిస్తారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాజు వేద పండితులతో పుట్ట వద్దకు చేరుకొని స్వామి వారికి పూజలు చేస్తారు. రాజు వారు పూజలతో సంతోషించిన స్వామి వారు 10 సంవత్సరాల బాలుడి రూపంలో పుట్ట నుండి బయటకు వస్తారు. అప్పుడు రాజు వారు 10 సంవత్సరాల బాలుడిని ఎత్తుకొని మద్దిలేరు కాలువ దగ్గరకు తీసికొనివచ్చి కూర్చోబెట్టి పూజలు చేసిన తరువాత స్వామి వారు శిల రూపంలోకి మారిపోతారు. మద్దిలేరు కాలువ పక్కనే నరసింహ స్వామి ప్రత్యక్షంగా కనబడినందున ఈ స్థలం మద్దిలేటి నరసింహ స్వామి ఆలయం అని పిలువబడింది. ప్రతి శుక్ర, శనివారాల్లో జరిగే పూజలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. భక్తులు తాము అనుకున్న కోర్కెలు నెరవేరగానే బంధుమిత్ర సమేతంగా క్షేత్రాన్ని దర్శించుకోవడం ఆనవాయితీ. జిల్లాలో స్వామివారి పేరుతో మద్దయ్య, మధు, మధుకిరణ్, మద్దిలేటి, మద్దిలేటమ్మ, మద్దమ్మ, మంజుల, మధనేశ్వరి, మయూరి ఇలా రకరకాలుగా పేర్లు పెటుకొని తమ భక్తిభావాన్ని చాటుకుంటున్నారు.



## యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

**- ఎంపీడీఓ రమణారావు**



**దేవనకొండ, జూన్03, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరూ యోగాసనాలు చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందని ఎంపీడీఓ రమణారావు పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక కార్యాలయంలో ఎస్‌హెచ్‌జీ మహిళలతో యోగాసనాలు వేయించారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. ప్రతిఒక్కరూ యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌జీ మహిళలు, ఏపీఎం, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ మాస్టర్ ట్రైనర్స్, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

## వడ్లరామాపురంలో పారిశుద్ధ్య పనుల పరిశీలన



**ఆత్మకూరు, జూన్03, ప్రభాతవార్త:** గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆత్మకూరు డిప్యూటి ఎంపిడిఓ కే. బాలు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలన చేసి గ్రామ పంచాయతీని తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఆనారోగ్యాలకు గురికాకుండా ఉండవచ్చన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈయన వెంటా మండల కోఆర్డినేటర్ నాగన్న, తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఇంటింటా సర్వే

**-టిడిపి నాయకులు**



**వెలుగోడు, జూన్ 3, ప్రభాతవార్తః** శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు వెలుగోడు పట్టణ లక్ష్మీనగర్‌లో మంగళవారం ప్రజా సమస్యలపరిష్కారానికి తెదేపా నాయకులు ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈసర్వేలో ఫించన్లు, రేషన్‌కార్డులు వైద్యసేవలు, రేషన్‌పంపిణి తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను నోట్‌చేసుకొని సమస్యపరిష్కారానికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని ప్రజలకు హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్, పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం వీరభద్రుడు, డాక్టర్ జాకీర్ ఉసేన్, ఇంతియాజ్ అహమ్మద్, శంకర్‌రెడ్డి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశ్రయం జీవితానికి చరితార్థం చేకూరుస్తుంది

**- డాక్టర్ మల్లు వెంకటరెడ్డి**



**దేవనకొండ, జూన్03, ప్రభాతవార్త;** మహనీయుల ఆశ్రయం ఉత్తమ మార్గాన నడుచుటకు, ఉన్నత లక్ష్యానికి చేరుకోవడానికి తోడ్పడి జీవితానికి చరితార్థం చేకూరుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని తెర్నెకల్ గ్రామంలోని కొండ మాధవస్వామి దేవస్థానంలో ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఎం. అరుణ్‌కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు. సమాజాన్ని ఐక్యమత్యంగా ఉంచి ధర్మ మార్గాన నడిపించేది ధార్మిక కార్యక్రమాలేని, ఇటువంటి కార్యక్రమాలు జనులందరూ ఆదరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ధార్మిక ప్రవచకుల బత్తుల సుంకయ్య, శ్రీ మద్రామాయణంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసులు, ఆలయ ధర్మకర్త కొండగేరి శ్రీరాములు, బోయ చెన్నప్ప, సగర సంఘం అధ్యక్షులు గద్దం నాగరాజు, భజన మండలి అధ్యక్షులు మురళి, మాల రాజు పాల్గొన్నారు.

## దోమ కాటువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**గోనెగం డ్ల, జూన్, 3, ప్రభాతవార్త:** ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమ కాటు వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్ని వైద్యులు రంగా రవళి కోరారు. మంగళవారం మలేరియా వ్యతిరేఖ మాసోత్సవం సందర్బంగా మండల కేంద్రమైన గోనెగండ్ల లో వైద్య సిబ్బంది పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. దోమల వల్ల కలిగే వ్యాదులను గురించి ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దోమల ద్వార మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలుతాయని అందుచేత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. దోమల ద్వార వచ్చే వ్యాధులన పట్ల ప్రజలకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హనుమంతు, సుధాకర్, పరమేష్ ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## నిర్ణిత సమయంలోగా సర్వేలను పూర్తిచేయాలి



**కొత్తపల్లె, జూన్ 3, ప్రభాతవార్తః** సచివాలయ సిబ్బంది గ్రామాల్లో నిర్వహిస్తున వివిధ రకాల సర్వేలను నిర్ణిత సమయంలోపు పూర్తిచేయాలని ఆత్మకూరు డిఎల్డీఓ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని దుద్యాల ఎదురుపాడు గ్రామ సచివాలయాలను ఎంపీడిఓ మేరీతో కలిసి అకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న ప్రభుత్వ సర్వేలు అన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా యోగా దినోత్సవం సందర్బంగా యోగాంధ్ర కార్యక్రమం కోసం రిజిస్ట్రేషన్‌లను వేగవంతం చేయాలని సూచించారు. సిబ్బంది విధులకు కూడ సరైన సమయంలో హాజరయి ప్రజలకు అదుబాటులో ఉండాలని సూచించారు.

# రైతులను మోసగిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తాం

**– బయోలు ప్రోత్సహిస్తే క్రిమినల్ కేసులే .. – అగ్రికల్చర్ డైరెక్టర్ అధికారి ఎన్.సాలురెడ్డి హెచ్చరిక**

**కోడుమూరు, జూన్ 3, ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ సందర్భంగా రైతుల అవసరాలను ఆసరాగ చేసుకొని వారికి అవసరమయ్యే విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందుల విక్రయాలపై మోసగించే చర్యలకు పాల్పడితే చర్యలు తీసుకోవడమే గాక వారి లైసెన్స్‌లను రద్దుచేస్తామని అగ్రికల్చర్ డైరెక్టర్ అధికారి ఎన్. సాలురెడ్డి హెచ్చరించారు. మంగళవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో మండలంలోని ఎరువులు, విత్తన, క్రిమీ సంహారక డీలర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఏడాది వానలు ముందుస్తుగా కురిసిన వాటితో ఇక్కడ జరిగిన విత్తన సాగు ఏ మేరకు జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో అధిక శాతం పత్తి పంటలను సాగు చేసుకునే రైతులు ఎంత మేరకు సాగు చేసిన వివరాలు ఎమైన ఉన్నాయా అన్నారు. విత్తన విక్రయాలపై విత్తన సీడ్స్ డీలర్లు తప్పని సరిగా ప్రభుత్వ అనుమతున్న పి.సి సర్టిఫికేట్‌తో పాటు విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్నారు. అంతే గాక డీలర్ల దుకాణాల దగ్గర తప్పని సరిగా ధరల పట్టికలు సూచించే వాటికి సంబంధించిన ధరల వివరాల బోర్డులను ఉంచాలన్నారు. అదే విధంగా ప్రతి ఏటా నాలుగు సార్లు డీలర్ల దుకాణాలపై తనిఖీలు ఉంటాయన్నారు. ఈ తనిఖీలో డీలర్లు దగ్గర రికార్డులు సరిగా ఉండాలని రికార్డులల్లో ఎలాంటి పొరపాట్లు జరిగినా సహించేదిలేదన్నారు. ఎక్కడా



కూడా బయోఉత్పత్తులను విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. క్రిమీ సంహారక మందులకు ప్రభుత్వ అనుమతులున్న వాటికి సరైన రికార్డులు చూపించాలన్నారు. అంతే గాక ఎరువుల డీలర్లు వ్యాపార ఆదాయాలను పెంచుకునేందుకు తమ దగ్గర ఆర్గానిక్ ఎరువులున్నాయని మోసగించే పద్దతులు చేస్తే చర్యలు తప్పవన్నారు. అలాగే ఎరువుల డీలర్లంతా తప్పని సరిగా ఈ పాస్ మిషన్స్ ద్వారానే ఎరువుల విక్రయాలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి రవిప్రకాష్, మండలంలోని ఆయా గ్రామాల విత్తన, పెస్టిసైడ్స్, ఎరువుల డీలర్లు పరమేశ్వర రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, తులసీ రెడ్డి, శివరాముడు, పట్నం క్రిష్ణమూర్తి, ప్రవీణ్, స్వప్న సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**పంటల సాగుపై రైతులతో ప్రత్యేక సమావేశం :** కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన రైతులకు పంటల సాగుపై రైతులతో వ్యవసాయ అధికారులు ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతుల ప్రయోజనాలపై నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు పంటల సాగుపై సశ్యరక్షణ చర్యల గురించి వివరించారు. ఈ సమావేశంలో బనవాసి వ్యవసాయ క్షేత్ర నిపుణులు మౌనిక, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా మలేరియా అధికారి నూకరాజు**



**మంత్రాలయం, జూన్ 3, ప్రభాతవార్త:** ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం అయిన ఒదున మండల వైద్యాధికారులు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి నూకరాజు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఎంఎల్‌హెచ్‌పి, సూపర్ వైజర్‌లకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ముఖ్యంగా ప్రజలు మలేరియా. డెంగ్యూ, కలరా, తీవ్రమైన జ్వరాలతో బాధపడే అవకాశాలు ఉంటాయన్నారు. కావున మండల వైద్యాధికారులు ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు ప్రతిరోజు గ్రామాల్లో పర్యటించి వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. వైద్యసిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నూర్జహాన్, మండల వైద్యాధికారిణి డా.గోవిందమ్మ, సబ్‌యూనిట్ ఆఫీసర్ నరసింహులు, సూపర్‌వైజర్ మాధవపస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు గూడూరులో తలపెట్టిన వెన్నుపోటు దినంను విజయవంతం చేద్దాం .. తరలిరండి

**– జిల్లా వైసీపీ పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు అస్లాం**



**గూడూరు, జూన్ 3, ప్రభాతవార్త :** కోడుమూరు నియోజకవర్గం గూడూరులో బుధవారం వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తలపెట్టిన వెను న్నపోటు దినాన్ని విజయవంతం చేద్దామని జిల్లా వైసీపీ పంచాయతీ విభాగ అధ్యక్షులు పిఎన్ అస్లాం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వెన్నుపోటు రాజకీయాలను వ్యతిరేకించడమే గాక రెడ్ బుక్ రాజ్యాంగంతో జరుగుతున్న అరాచక పాలనను అంతమొందించేందుకు ఊరు వాడంతా ఏకం కావాలని సూచించారు. ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం అన్ని రంగాలను అదోగతి పాల్ చేసిందని, సంక్షేమాన్ని మర్చి వైసీపీపై కక్షకట్టే రాజకీయాలకు పాల్పడుతూ అక్రమ కేసులతో మారణ హోమాన్ని సృష్టిస్తుందని ఆరోపించారు. ఇలాంటి పాలనపై జనమంతా కూటమి పాలనను ఎండగట్టి కూటమి పాలనపై తిరుగుబాటుకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రజా పాలన పేరుతో కూటమి పాలన చేస్తున్న వెన్నుపోటు రాజకీయాలను ఎదురిద్దామని, ఆ ప్రభుత్వ వైఖరిపై గళం విప్పుదామని రండని ఆయన పురమిడించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైకాపా అధినం నుంచి నేతలంతా హజరవుతున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండల్లాల నుంచి వైసీపీ శ్రేణులు, ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలిరావాలన్నారు.

## నిరుపేద కుటుంబంలో మెరిసిన విద్యా కుసుమం

**–కోచింగ్ లేకు ఒడానే గురుకులలో సాధించిన సీటు –ప్రత్యేకంగా అభినందించిన ఉపాధ్యాయులు**



**మంత్రాలయం, జూన్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన బాలికలు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఉచితంగా సీటు సాధించినట్లు హెచ్ఎం రత్నకుమారి మంగళవారం విలేకరులకు తెలిపారు. దీంతో నిరుపేద కుటుంబంలో విద్యాకుసుమం మిరిసిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎటువంటి కోచింగ్ లేకుండా కేవలం పాఠశాల ఉపాధ్యాయులు బోధించిన పాఠాలతోనే ఈ సీట్లు సాధించినట్లు పేర్కొన్నారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన తలారి నాగరాజు, అంపమ్మల కుమార్తె అయిన తలాని శిరీష అనే విద్యార్థిని గ్రామంలోని బంగారమ్మవ్వ దేవాలయం వద్దవున్న హైస్కూల్‌లో చదువుతోంది. అయితే ప్రభుత్వం నిర్వహించిన బిసి. గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో శిరీష 100 మార్కులకు గాను 82మార్కులు సాధించి ఉచితంగా ప్రభుత్వ సీటును సంపాదించింది. అదేవిధంగా ఉప్పర ఇందు, భారతి అనే విద్యార్థినీలు సైతం 50 మార్కులకు గాను 38 మార్కులు సాధించి ఉచితంగా సీటును సాధించారు. వీరి ముగ్గరి కుటుంబాలది కూడా నిరుపేద కుటుంబాలు. రెక్కాడితే కాని డొక్కాడని వీరి తల్లిదండ్రులు పిల్లలను మాత్రం ఎంతవరకైనా చదివించడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ముగ్గురు నిరుపేద విద్యార్థులు ఉచితంగా ప్రభుత్వ సీట్లు సాధించడంతో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మెన్ జెట్టిపద్మనాభం, హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉప్పర ఈరన్న ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## రైతుభరోసా రథంపై నిర్లక్ష్యమా?

**– రైతుభరోసా బస్సుతో రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలి**

**– ఎపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా సహాయకార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు**



**కల్లూరు, జూన్ 3, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో రైతుభరోసా రథం(బస్సు)తో రైతులకు పంటలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని ఎపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావులు కోరారు. ఇందుకు సంబంధించి మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలో జెడిఏ వరలక్ష్మికి వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం జగన్నాథం, దంభోళం శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో రైతులు పంటలు పండిస్తూ వివిధరకాల విత్తనాలతో, మందులతో, ప్రకృతి వైపరీత్యాలతో సతమతమవుతున్నారన్నారు. ఇలాంటి విషయాల్లో ప్రభుత్వం వారు, వ్యవసాయశాఖ రాష్ట్రంలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి రైతుభరోసా రథం(బస్సును) ఏర్పాటుచేశారన్నారు. ఆ రథం ఉమ్మడిజిల్లాకు వచ్చి ఏడాది అయినా ఈ బస్సును రైతుల దగ్గరికి తీసుకువెళ్లి, ఈ బస్సుద్వారా విత్తనశుద్ధి, విత్తనాలు విత్తడం, మందుల వినియోగం, నాటువేయడంలో పద్ధతులు తదితర వాటిని తెలియజేయవచ్చునన్నారు. వివిధరకాల వాణిజ్య పంటలపై అవగాహన కల్పించేందుకు బస్సు ఏర్పాటుచేసినా అధికారుల నిర్లక్ష్యంతో లక్షలు విలువచేసే బస్సును పక్కన పెట్టి మౌనంగా ఉన్నారన్నారు. ఈ సమస్యను పూర్తిస్థాయిలో సమీక్ష చేసి రథంను నడిపి రైతులకు అవగాహన కల్పించాల్సిన వ్యవసాయశాఖ రథాన్ని పక్కన పెట్టడం దారుణమన్నారు. ప్రత్యేక చొరవచూపి రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని లక్షలాది రూపాయల వ్యయంతో రైతు వాహనాన్ని నంద్యాల జిల్లాకు కేటాయించారన్నారు. అయితే కర్నూలు జిల్లాను పట్టించుకోకుండ అధికారులు నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కిన వారిపై చర్య తీసుకుని రథాన్ని వెంటనే వినియోగం తీసుకువచ్చి రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నటేకూరు చిదరంబరం, రుక్మాన్, పాల్గొన్నారు.

## మన్యం భూములకు వేలాలు నిర్వహించండి

**చాగలమర్రి, జూన్ 3, ప్రభాతవార్త:**



మండలంలోని చింతలచెరువు గ్రామానికి చెందిన మాన్యం భూములకు వేలంపాటలు నిర్వహించాలని గ్రామప్రజలు కోరుతున్నారు. గ్రామంలోని ఆంజనేయస్వామి, ఈశ్వరదేవాలయం, భైరవస్వామికి సంబంధించిన 29 ఎకరాలు మన్యం భూములకు వెంటనే వేలంపాటలు నిర్వహించాలని దేవాదాయశాఖ అధికారులను గ్రామప్రజలు, గ్రామపెద్దలు కోరుతున్నారు. రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటివరకు వేలంపాటలు నిర్వహించలేదని, వేలం పాటల వల్ల దేవాయాలకు ఆదాయం వస్తే దేవాలయాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలు అంటున్నారు. దేవాదాయశాఖ అధికారులు వెంటనే స్పందించి వేలంపాటలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పగిడ్యాల గ్రంథాలయంలో వేసవి పునశ్చరణ కార్యక్రమము



**పగిడ్యాల, జూన్ 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పగిడ్యాలలోని గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ ఆధ్వర్యంలో వేసవి పునశ్చరణ కార్యక్రమము నిర్వహించారు. విద్యార్థులు రీడింగ్ సమయంలో విద్యార్థులు కథల పుస్తకాలు చదువుకున్నారు. గ్రామర్ ఇంగ్లీషు కథలలోని ఎ క్లవర్ జెస్టిస్ కథను గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ విద్యార్థుల చేత చదివించారు. అందలోని భావాన్ని వివరించారు. విద్యార్థులు కొన్ని చిత్రాలు డ్రాయింగ్ వేసి చూపించారు. విద్యార్థులు చక్కగా డ్రాయింగ్ వేసి కలర్స్ అద్ది చూపించారు. డ్రాయింగ్ వేసిన విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులను అందజేశారు. విద్యార్థులు క్రికెట్, క్యారమ్స్, చెస్ ఆటలు అడుకున్నారు. విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రుద్రవరం అటవీ కార్యాలయం తనిఖీ

**రుద్రవరం, జూన్ 3, ప్రభాతవార్త:**



రు ద్రవరం అటవీ కార్యాలయాన్ని మంగళవారం నంద్యాల ఎఫ్‌డిపిటి కృష్ణమూర్తి, డిడిపిటి అనురాగ్ మీనాలు తనిఖీ చేశారు. సబ్ డివిజనల్ ఫారెస్టు అధికారి శ్రీనివాసులురెడ్డి, ఫారెస్ట్ ఆఫీసర్ బి.శ్రీపతినాయుడు ఆధ్వర్యంలో రుద్రవరం అటవీక్షేత్రాధికారి కార్యాలయ ప్రాంగణంలోని నర్సరీని వారు సందర్శించి నర్సరీలో మొక్కల పెంపకం గురించి సవివరంగా వివరించి సూచనలందించారు. ఈ నర్సరీలో అటవీమొక్కలను పెంచడం ద్వారా అడవుల సంరక్షణ జరిగి అటవీవిస్తీర్ణం పెంచుకునే అవకాశం ఉంటుదన్నారు. అడవులు వన్యప్రాణుల సంరక్షణలో ప్రతి ఒక్కరు నిబద్దతతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అహోబిలసెక్షన్ డివైఆర్ఓ ముర్తుజావలి, ఎఫ్ఎస్ఓ, డివనిపెంటసెక్షన్ రామక్రిష్ణ, డాగ్‌స్క్వాడ్ మాబుఖాన్, ఎఫ్‌బిఓ సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికూలీకి పాముకాటు

**రుద్రవరం, జూన్ 3, ప్రభాతవార్త:**



ఉపాధిహామీ పనులు చేస్తుండగా ఉపాధికూలీ పాముకాటుకు గురయ్యారు. మంగళవారం మండలంలోనిఇ బి.నాగిరెడ్డిపల్లె గ్రామ సమీపంలో ఉపాధిపనులు చేస్తుండగా ఓబులేసు అనే ఉపాధికూలీకి పాము కాటువేసింది. దీంతో ఆయన అస్వస్థతకు గురయ్యారు. వెంటనే తోటీ కూలీలు అతడిని చికిత్సనిమిత్తం రుద్రవరంలోని ఆయుర్వేద వైద్యుడి దగ్గరకు తీసుకువచ్చి చికిత్స చేయించారు.

## అమలుకు నోచుకోని హామీలు ఎందుకు బాబు.....

**– కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి**



**ఆదోనిలీగల్, జూన్03, ప్రభాతవార్త;** అమలుకు నోచకోని హామీలను ఎన్నికల సమయంలో ప్రజలకు ఎందుకు గుప్పించి అధికారం చేపట్టావు చంద్రబాబు అని వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు మళ్లీ ప్రజల వద్దకు వచ్చి అబద్దాల హామీలు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ యేడాది కాలంలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఎన్నికల సందర్భంలో ఇచ్చిన వాగ్ధానాలు ఒకటి కూడా అమలుకు నోచుకోలేదన్నారు. అందువల్ల కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక చర్యలకు నిరసనగా ఈనెల 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో చేపట్టే ఈ నిరసన ర్యాలీలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి

**పాములపాడు, జూన్ 3, ప్రభాతవార్త:**




కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేస్తు నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని వాటిని తక్షణమే రద్దుచేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం, మండల కార్యదర్శి మేకల రాజు అంగన్ వాడీ వర్కర్లు అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి శివలక్ష్మీలు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ ఎంతో కష్టపడి సాదించుకున్న కార్మిక చట్టాలను అణగదొక్కె లేబర్ కోడ్‌లను రద్దుచేయాని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను యధావిధివిధంగా అమలు చేయాలని స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, అసంఘటిత కార్మికులకు ఎలాంటి సంక్షేమబోర్డు ఏర్పాటు చేయలేదని బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అంగన్‌వాడీలకు, ఆశా వర్కర్లకు మధ్యాహ్నభోజన కార్మికులకు ఎలాంటి జీతాలు పెంచలేదన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు సంవత్సరాల తరబడి పనిచేస్తున్నా వారిని పర్మనెంట్ చేయలేదన్నారు. పాత పెన్షన్ విధానం అమలుచేస్తామని చెప్పారు తప్ప వాటిని గురించి మాట్లాడడం లేదన్నారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు

## పచ్చిరొట్టె ఎరువుల ద్వారా నేల సారవంతం

**– జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ**

**నంద్యాల, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:**



ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురుస్తున్నందున రైతులు వరిసాగుకు ముందు పచ్చిరొట్టె ఎరువులైన జీలుగ, పిల్లిపెసర, మినుము సాగుచేయడం వల్ల భూమిలో కర్బన శాతం పెరిగి నేల సారవంతమవుతుందని జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ తెలిపారు. మంగళవారం నంద్యాల మండలంలోని అయ్యలూరు, పెద్దకొట్టాల గ్రామాల్లో యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ మాట్లాడుతూ వరిగట్లపై కంది, కూరగాయలు సాగుచేయడం వల్ల రైతులు అదనపు ఆదాయం పొందవచ్చునన్నారు. ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటించి నాణ్యమైన దిగుబడులు పొందాలని సూచించారు. కెవికె కోఆర్డినేటర్ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా భూసారపరీక్షలు చేయించుకుని అందుకు అనుగుణంగా ఎరువులు వాడటం వల్ల సాగు ఖర్చులు తగ్గుతాయన్నారు. విచక్షణా రహితంగా మందులు వాడకుండ సమగ్రసస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ రైతులు సాలువరి సాగుచేయడం వల్ల సేద్యపు ఖర్చులు తగ్గుతాయన్నారు. వరిలో ఎన్‌డిఎల్ఆర్ 7, ఆర్ఎన్ఆర్ 15048 రకాలు ఖరీఫ్ సాగుకు అనువైన వన్నారు. వరిలో ఎరువులను మోతాదుకు మించి వాడకుండ నత్రజని ఎరువులను మూడు ధపాలుగా వాడాలని తెలిపారు. ఉద్యాన అధికారి నాగరాజు మాట్లాడుతూ రైతులు అధిక ఆదాయాన్ని ఇచ్చే పండ్లతోటలు, కూరగాయలు సాగుచేయాలన్నారు. ఉద్యానశాఖ ద్వారా రాయితీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె కోఆర్డినేటర్ ధనలక్ష్మి, శాస్త్రవేత్తలు సుధాకర్, సుగన్న, హాఫీజ్‌పర్వీన్, నంద్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్, జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, నంద్యాల మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు, ఉద్యాన అధికారి శ్రీధర్, బిటిఎం ఉమామహేశ్వరి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముక్తార్‌బాషా, మణిమోహన్‌రెడ్డి, షర్మిల, గ్రామ వ్యవసాయ సహాయకులు మాధురి, అయ్యలూరు సర్పంచ్ ఓబులేసు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలను అనుసరించి ఎరువులను వినియోగించుకోవాలి



**పాములపాడు రూరల్, జూన్ 3, ప్రభాతవార్త:** రైతులు భూసార పరీక్షలను అనుసరించి ఎరువులను వినియోగించుకున్నట్లయితే అధిక దిగుబడులు పొందవచ్చని శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, ఆదినారాయణలు సూచించారు. వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని మండలంలోని వేంపెంట, భానకచర్ల, పాములపాడు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులకు వారు పలు సూచనలు చేశారు. వికసిత్ సంకల్ప అభియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. రైతులు భూమి సారవంతాన్ని పెంచుకునేందుకు పశువుల పేడను వినియోగించుకోవాలన్నారు. చిరుధాన్యాల సాగుచేసుకోవాలన్నారు. పంట మార్పిడి పాటించినట్లయితే దిగుబడులు పెరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ, జిల్లా వనరుల కేంద్రం ఏవో హేమలత, మండల వ్యవసాయ అధికారి ఫణిశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## మలేరియా భూతాన్ని తరుముదాం

**–చాగలమర్రి వైద్యాధికారిణి అంజలి**



**చాగలమర్రి, జూన్ 3, ప్రభాతవార్త:** మలేరియా భూతాన్ని సమిష్టి కృషితో తరిమేద్దామని చాగలమర్రి వైద్యాధికారిణి డా.అంజలి అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన చాగలమర్రిలోని పురవీధుల్లో మలేరియామాసోత్సవంలో భాగంగా వైద్యసిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండే విధంగా గ్రామీణ ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్యసిబ్బందికి సూచించారు. దోమలకు ఆవాసాలుగా ఉన్న నీటి కుంటలను గుర్తించి ప్రజల సహకారంతో నీటి నిల్వలేకుండ చూడాలన్నారు. కాలానుగుణంగా వచ్చే మలేరియా టైఫాయిడ్ తదితర వ్యాధులపట్ల జాగ్రత వహించేందుకు ఇంటింటా సర్వే నిర్వహించాలని కోరారు. వైద్యసిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు జిల్లా వైద్యాధికారికి నివేదికలు పంపుతామని డా.అంజలి తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రవణమ్మ, హెల్త్‌సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఎంపిహెచ్ఓలు వెంకటేశ్వర్లు, ఎంహెచ్‌పిలు, ఆరోగ్యకార్యకర్తలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందీశ్వరస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్03, ప్రభాతవార్త:** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## శ్రీ కుమారస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్03, ప్రభాతవార్త:** లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి(కుమారస్వామి)వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీసు బ్రహ్మణ్యస్వామివారికి ఈ విశక్ష అభిషేకం మరియు పూజదికాలు దేవస్థానం సేవగా(సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి. కుమారస్వామివారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రు బాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలగాలని, వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# మద్యం మత్తులోనే ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి

- మళ్లీపునరావృతం కాకుండ చర్యలు చేపట్టాలి
- మహిళలపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది
- మాజీ ఎంఎల్‌ఏలు కాటసాని, గంగుల



**చాగలమర్రి, జూన్ 3, ప్రభాతవార్త**
రాష్ట్రంలో మద్యం ఏరులుగా మారడంతో ఇలాంటి ఘటనలు రోజురోజుకు పెరిగిపోతునా న్నయని నంద్యాల జిల్లా వైకాపా అధ్యక్షులు కాటసానిరాంభూపాల్‌రెడ్డి, ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్‌ఏ గంగుల బ్రిజేంద్రారెడ్డిలు విమర్శించారు. మంగళ వారం వైకాపా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసానిరాంభూపాల్‌రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు పోచాబ్రహ్మానంద రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి, నంద్యాల జిల్లా పార్లమెంటు పరిశీలకురాలు కల్పతారెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ శిల్పాచక్రపాణిరెడ్డి, ఎంఎల్‌సి ఇషాక్‌బాషలు చాగలమర్రి మండలంలోని తోడేండ్లపల్లె గ్రామానికి చేరుకుని దీక్షిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దీక్షిత ఫోటో వద్ద క్యాండిల్‌తో రెండు నిమిషాలు మౌనం పాటించారు. వైకాపా తరపున బాధిత కుటుంబానికి రూ.2లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతనెల 23న వైఎస్ఆర్ జిల్లా మైలవరం మండలంలో తోడేండ్లపల్లె గ్రామానికి చెందిన దీక్షిత అనే చిన్నారిపై జరిగిన అఘాయిత్యంలో పూర్తిగా తెలుగుదేశం ప్రభుత్వం విఫలమని దుయ్యబట్టారు. గత వైకాపా ప్రభుత్వంలో దిశ చట్టాన్ని జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని, చట్టం ఉన్నంతవరకు మహిళలపై దాడులు చేయాలంటే వణికిపోయేవారన్నారు. కేవలం ఒక్క ఫోన్‌కాల్‌తో మహిళలు రక్షణపొందే వారన్నారు. అలాంటి చట్టాని న్న తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత తీసివేసిందన్నారు. అందువల్ల మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని విమర్శించారు. ఏగ్రామంలో చూసినా మూడు నుంచి నాలుగుబెల్టుషాపులు నిర్వహిస్తున్నారన్నారు. ఇంటింటికి రేషన్‌షాపు తీసేసి ఇంటింటికి మద్యాన్ని ఏరులై పారిస్తున్నారన్నారు. దీంతో మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయన్నారు. దీక్షిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండు చేశారు. తమ ప్రభుత్వంలో ప్రభుత్వ షాపులు నిర్వహిస్తుండటంతో బెల్టుషాపులు ఉండేవి కాదన్నారు. ఎన్నికల్లో సూపర్‌సిక్స్ హామీలతో అధికారంలోనికి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత పథకాలు అందించకుండ ప్రజలను పూర్తిగా మోసం చేసిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో మంచిపథకాలు అందించారన్నారు. ప్రజలు కూడ ఆలోచన చేయాలన్నారు. దీక్షిత కుటుంబానికి నంద్యాల జిల్లా వైకాపా తరపున అండగా ఉంటామని వారు తెలిపారు. నా బిడ ్డకు జరిగిన అన్యాయం ఏబిడ్డకు జరుగ కూడదు:దీక్షిత తల్లి:ఇలాంటి సంఘటన రాష్ట్రంలో ఏ బిడ్ ్డకు జరుగకూడదని దీక్షిత తల్లి బోరున విలపించారు. అటువంటి రాక్షసులకు మరణదండన విధించేలా ప్రభుత్వా లు చూడాలన్నారు. ఎవరు ఎంత ఓదార్చిన తమ ఆవేదన తీరేది కాదని తెలిపారు.

**సంఘటన వద్దకు ఏ ఒక్కరు రాలేదు: దీక్షిత తండ్రి:** మైలవరంలో నాబిడ్డకు జరిగిన సంఘటనలో ఏ ఒక్క మంత్రి చూడటానికి రాలేదని దీక్షిత తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. దగ్గరలో మహానాడు జరుగుతున్నా మంత్రులు, రాష్ట్రమంతా అక్కడ ఉన్నా ఎవరు కన్నెత్తి చూడలేదన్నారు. ఆ ఒక్కటే నాకు బాధ కలిగించిందన్నారు. నా బిడ్డకు జరిగిన అన్యాయం మరి ఎవరికి జరుగకూడదని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు భూమాకిషోర్‌రెడ్డి, ఎంపిపి వీరభద్రుడు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి షేక్‌బాబులాల్, ఎంపిపి రాఘవేంద్రారెడ్డి, చుండూరు వెంకటరమణ, సర్పంచ్ గోవిందయ్య, శ్రీనివాసులు, గణేష్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, శేషు, రమేష్ నాయకులు, కార్యకర్తలు,

# యంత్రంతో విత్తు చక్కగా ఉంటుంది చూడు

- మొక్కజొన్న పంటలో యంత్రంతో విత్తనాలు ఆదా



**రుద్రవరం, జూన్ 3, ప్రభాతవార్త :**
ఆధునిక పరిజ్ఞానంలో నేడు అనే కరంగాలు ఎంతో అభివృద్ధిచెందడం మనం చూస్తున్నాం. ప్రస్తుతం వ్యవసాయరంగంలో రైతులు ఆధునిక పరిజ్ఞానం వైపు చూస్తూ ముందుకెళుతున్నారు. ఇప్పటికే రైతులు యంత్రాల సాయంతో వ్యవసాయం చేస్తున్నారు. శ్రమ తక్కువతో పాటు పంటలో అధికదిగుబడులు సాధించేందుకు మొక్కజొన్న పంటలో రైతులు యంత్రాల సాయంతో విత్తనాలను విత్తుతున్నారు. మండలంలోని అప్పనపల్లె గ్రామంలో ఎంతో మంది రైతులు యంత్రంతో మొక్కజొన్న విత్తనాలను నాటారు. గ్రామంలో ఇప్పటికే దాదాపు 25ఎకరాలకు పైగా మొక్కజొన్ని విత్తనాలను నాటారు. వ్యవసాయంలో సీడర్ అనే యంత్రంలో మొక్కజొన్న విత్తనాలను పోసి ఒకే ఒక వ్యక్తి కూలీల సహాయం లేకుండానే విత్తడం చేస్తున్నారు. ఈ యంత్రానికి వెయ్యి రూపాయలు బాడుగను చెల్లించి రోజుకు రెండు ఎకరాల్లో విత్తనాలను సాళ్ల వెంట చక్కగా నాటుతున్నారు. ఒక ఎకరాకు మనుషులతో నాలుగు ప్యాకెట్ల విత్తనాలను నాటాల్సి ఉండగా యంత్రం సాయంతో ఒక ఎకరాకు కేవలం రెండు ప్యాకెట్లు పైగా మాత్రమే వాడుతున్నారు. యంత్రం సాయంతో అయితే విత్తు చక్కగా ఉంటుంది. మనుషులతో విత్తనాలను నాటితే నాసిరకంగాను, దిగుబడి తక్కువగా ఉంటుందని యంత్రంతో విత్తనాలను నాటుకుంటే పంట దిగుబడి పెరుగుతుందని రైతులు అంటున్నారు.

**యంత్రంతో నాటడం మాకు ఎంతో లాభసాటి:**
రైతు వెంకటసుబ్బయ్య, అప్పనపల్లె గ్రామం: మొక్కజొన్న పంటలో యంత్రంతో విత్తనాలను నాటడం మాకు ఎంతో లాభదాయకం, మనుషులతో నాటితో విత్తనాలు ఎక్కువ అవసరం. యంత్రంతో నాటితే విత్తనాలు తక్కువగా వాడుతున్నాం. యంత్రంతో నాటిన విత్తనాల మొక్కజొన్న పంటలో మేము అనుకున్నంతగా దిగుబడి వస్తుంది. ఇలా చేయడం వల్ల వ్యవసాయం లాభసాటిగా మారుతుంది.



# నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటిది



**వెలుగోడు, జూన్ 3, ప్రభాతవార్తః**
నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలాంటిందని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వెల్పనూరులోని ఆయన స్వగృహంలో నియోజకవర్గానికి సంబంధించిన రోగాలతో అనారోగ్యభారీనపడి చికిత్స చేయించుకున్న 24 మంది లబ్దిదారులు సిఎం రిలీఫ్ ఫండ్ ధరఖాస్తు చేసుకోగా వారికి రూ.16,45,960లు చెక్కులను మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. అనంతరం లబ్దిదారులకు చెక్కులను పంపిణి చేశారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ నిరుపేదలు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికస్థోమత లేనివారి సిఎం రిలీప్ ఫండ్ ఒక వరంలాంటిదన్నారు. నియోజకవర్గంలో ఇలా అనారోగ్యానికి గురయి నిరుపేదలు పార్టీలకతీతంగా అర్హులైనవారికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం లబ్దిదారులు తమ ధరఖాస్తులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుబజార్‌లలో మరమ్మత్తులకై టెండర్లు




**కర్నూలు అర్బన్, జూన్ 3, ప్రభాతవార్తః**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ కడప వారు కర్నూలు సీ క్యాంపు రైతు బజార్ అమీన్ అబ్బాస్ నగర్ కొత్త పేట రైతుబజార్ నూతనంగా నిర్మించిన గోవర్ధన్ రైతుబజార్‌లకు మరియు ఆదోని రైతుబజారుకు మరుగుదొడ్లు, అదనపు వసతులకు రంగు వేయుటకు, రిపేరువర్కులు చేయడానికి, ఆర్వో ప్లాంట్, డిస్ప్లేబోర్డులు, పెయింటింగ్ పనులకు మంజూరు చేసిన రూ,13,40,501ల పనులకై టెండర్లు ఆహ్వానించడం జరిగింది. అర్హత గల లైసెన్స్ కాంట్రాక్టర్లు టెండరుదారులు 1శాతంతో రుసుం చెల్లించి టెండర్లో పాల్గొనాల్సిందిగా అర్హత నిర్ణయించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

# ప్రజలకు అండగా ఉంటామని పోలీసుల భరోసా

- నంద్యాల వైఎస్ఆర్‌నగర్‌లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**నంద్యాల, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి**
శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ప్రజలకు అండగా ఉంటారనే నమ్మకాన్ని కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా నంద్యాల వైఎస్ఆర్ నగర్‌లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి చర్యలు తప్పవని హెచ్చరించారు. నంద్యాల జిల్లా ఎస్‌పి అధిరాజ్ సింగ్‌రాణా ఆదేశాలమేరకు మంగళవారం తెల్లవారుఝామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. నంద్యాల తాలుకా సిఐ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పోలీసులు, క్యూఆర్‌టి సిబ్బంది బృందాలుగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో ధృవపత్రాలు లేని 5బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు ఈశ్వరయ్య, వంశీధర్, చాంద్‌బాష, సబ్ ఇన్‌స్పెక్టర్లు ధనమ్మ, నజీర్‌లు పాల్గొన్నారు.



# మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**వెలుగోడు, జూన్ 3, ప్రభాతవార్తః**
మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారి కోసం స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలను ఏరాపటు చేసి ఇతరులకు కూడ ఉపాధి కల్పించేవిధంగా చేయడమే ఏపీ కూటమి ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వెలుగోడు పట్టణంలోని సచివాలయ-2 ఆవరణ యందు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యుఎస్ సహాకారంతో ఏర్పాటుచేసిన ఉచిత మహిళా కుట్టు శిక్షణాకేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సది ్వనియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. శిక్షణలో శిక్షకులు ఇచ్చిన నైపుణ్యాలు నేర్చుకొని ప్రస్తుత మార్కెట్‌లో అవలంబిస్తున్న నూతన డిజైన్ల ప్రావీణ్యం సంపాదించి పెద్ద పెద్ద కంపెనీలు ఇక్కడికి వచ్చేవిధంగా తయారుకావాలన్నారు. రానున్న కాలంలో ప్రతి మండలంలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.



ప్రభుత్వం మంజూరు చేసినా, చేయకపోయినా తానే సొంత ఖర్చులతో షేడ్‌ను ఏర్పాటు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. కేవలం అర్డర్లను తెచ్చుకొని కుట్టుకొని డబ్బులు సంపాదించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్‌లను ఒక్కొక్కటి నేరవేర్చడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా తల్లికి వందనం, ఉచిత బస్సు పథకాలు త్వరలోనే అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ డివో నాగరాజు, ఇంచార్జీ మహేశ్వరీలు మాటా ్లడుతూ ఈ శిక్షణ కేంద్రంలో 140 మంది మహిళలకు శిక్షణ ఇవ ్వడం జరుగుతుందన్నారు. ఉదయం 70 మందికి, మధ్యాహ్నం 70 మంది చొప్పున 90 రోజులు కుట్టు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈశిక్షణలో శిక్షకులుగా ఫాతిమా, అపరేటర్‌గా అఫ్తానా ఉంటారన్నారు. శిక్షణ పొందినవారికి ప్రశంస పత్రంతో పాటు కుట్టుమిషన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ మధుసూధన్‌రెడ్డి, పిఎస్ నరేంద్ర, టిడిపి నాయకులు అన్నారపు శేషిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్, ప్రధాన కార్యదర్శి వీరభద్రుడు, అమీర్ అంజా, మండ్ల శంకర్‌రెడ్డి, డాక్టర్ జాకీర్ ఉశేన్, అంబాల రామకృష్ణారెడ్డి, రఘుస్వామిరెడ్డి, సయ్యద్, వజీర్, ఖలీల్, షాలు బాషా, ముజిబ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత అభివృద్ధికి యోగా ఎంతో ఉపకరిస్తుంది

- రాయలసీమ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్





**కర్నూలు విద్య, జూన్ 3, ప్రభాతవార్తః**
వ్యక్తిగత అభివృద్ధికి యోగా ఎంతో ఉపకరిస్తుందని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి వెంకటబసవరావు తెలిపారు. యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా ఈనెల 17వ తేది నుండి 20వ తేది వరకు రాయలసీమ విశ్వవిద్యాలయంలో యోగా గురించి నాలుగు రోజులు వర్కుషాపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం తన ఛాంబర్‌లో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేసి వివరాలను వెల్లడించారు. నిపుణులైన శిక్షకులు ఈ వర్కుషాపుకు హాజరయి వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి రాయలసీమ యూనివర్శిటితో పాటు రామా అకాడమీ ఆఫ్ యోగిక్ సైనెన్స్ వారి తరుపున సర్టిఫికెట్ ప్రధానం చేస్తామన్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ఏకాగ్రతను పెంపొందించుకోవడానికి యోగా ఎంతో ఉపకరించే ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి ్సందిగా ఆచార్య బసవరావు పిలుపునిచ్చారు. అంతకు ముందు మే 21 నుండి జూన్ 21 వరకు కొనసాగనున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ లైబ్రరి వద్ద నిర్వహించిన స్వచా ్ంధ్ర కార్యక్రమంలో వైస్ ఛాన్సులర్ ఆచార్య వి బసవరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో వర్శిటి రెక్టార్ ఆచార్య ఎన్‌టికె నాయక్, రిజిస్ట్రార్ డా.బి విజయ్‌కుమార్ నాయుడు, చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్ నరసింహులు ఆచార్య ఆర్ భరత్‌కుమార్ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి నాగరాజు, యోగా కో ఆర్డినేటర్ డాక్టర్ బి కవిత, ఫిజికల్ డైరెక్టర్ పి శివకిశోర్‌తో పాటు వివిధ శాఖల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆటోనగర్‌లో 84సెంట్లు కబ్జా చేసిన అసోసియేషన్ అధ్యక్షులు

- స్థలాలు ఇస్తామని 150మంది వద్ద నగదు తీసుకున్నారని ఆరోపణ
- జిల్లా ఎస్‌పిని ఆశ్రయిస్తున్నాం
- ఆటోవర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్‌బాష



**నంద్యాల, జూన్ 3, ప్రభాతవార్త**
ఎంతో విలువైన నంద్యాల పట్టణ శివారులోని ఆటోనగర్‌కు సంబంధించి గోడౌన్, కార్యాలయం, 84సెంట్ల స్థలం కబ్జా చేశారని దినంద్యాల ఆటోవర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ బాష ఆరోపించారు. ఈ సందర్భంగా ఆటోనగర్‌లో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1995లో ఆటోనగర్ ఏర్పడిందన్నారు. గతంలో చామకాలువ సమీపంలో వాహనాలను మరమ్మత్తులు చేస్తూ ఉపాధిపొందేవారమన్నారు. రోడ్డు ప్రమాదాలు అధికం కావడంతో అప్పట్లో 45ఎకరాల్లో ఆటోనగర్ ఏర్పడిందన్నారు. ఇందులో 516 మంది సభ్యులకు డిప్పుల ద్వారా స్థలాలు కేటాయించారన్నారు. వారిలో డిప్పులో 316మందికి స్థలాలు వచ్చాయన్నారు. ఒక్కొక్కరికి అప్పట్లో 5సెంట్లస్థలం రాగా కొందరికి రాలేదన్నారు. ఇటీవల దాదాపు 150మందికి స్థలాలు ఇస్తామని ఒక్కొక్కరి వద్ద రూ.1.35లక్షలు తీసుకుని నేటికి స్థలాలు ఇవ్వకుండ ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. అసోసియేషన్ ఏర్పాటు సమయంలో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా 32మంది సభ్యుల అంగీకారంతో చేయాలన్నారు. ఈ నేథథ్యంలో ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్, మాజీ కౌన్సిలర్ జాకీర్‌హుసేన్, యూసఫ్‌లు ఎవరికి చెప్పకుండ గోడౌన్, ఆఫీసురూంతో పాటు 84సెంట్లు కబ్జాచేశారని ఆరోపించారు. న్యాయం కోసం మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టరు వద్దకు వెళ్లినా న్యాయం జరుగలేదన్నారు. న్యాయం కోసం జిల్లా ఎస్‌పిని ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు. ఆటోనగర్ కబ్జాకు గురైన స్థలాలు కాపాడాలని విజ్ఞప్తిచేశారు. నాటి నుంచి నేటివరకు స్థలాలు ఎవరెవరికి కేటాయించారు. జమాఖర్చుల వివరాలు చెప్పడం లేదని ఆరోపించారు. ఆటోనగర్‌లో దోపిడీ సమస్యను పరిష్కరించి అందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈసమావేశంలో షేక్‌కాదర్‌బాస, షేక్‌మక్బుల్, ఇమాంసా, బషీర్, జవీద్‌బాష, అమీర్‌బాష, ఇస్మాయిల్,శ్రీనివాసులు, తదితరులు పాల్గొనా ్నరు.



# వైన్ షాపు దొంగ అరెస్టు

-రూ.3.71 లక్షల నగదు స్వాధీనం



**బేతంచెర్ల, జూన్ 3, ప్రభాతవార్తః**
పట్టణంలోని రమ్య వైన్ ్సలో మే 25న జరిగిన దొంగతనం కేసులో ఆలమూరు అసాన్ అనే దొంగను అరెస్టుచేసి రూ.3,71,570లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సి వెంకటేశ్వర్‌రావు మంగళవారం తెలిపారు. వివరాల మేరకు మే 25న రమ్య వైన్స్ షట్టర్‌ను కట్‌చేసి క్యాష్ కౌంటర్‌లోని రూ.3.99 లక్షలను దొంగలించిన విషయంపై కేసు నమోదుచేసిన విషయం విధితమే. దర్యాప్తులో భాగంగా 2వ తేది సాయంకాలం దొంగతనం చేసిన చాగలమర్రికి చెందిన ఆలమూరు అసాన్ అనే వ్యక్తి సిమెంట్ నగర్‌లో కమ్యూనిటిహాల్ ఎదురుగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకొని తన వద్ద నుండి రూజ3.71.570ల నగదును స్వాధీనం చేసుకోవడంతో పాటు షట్టర్‌ను కట్‌చేసేందుకు వాడిన కట్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. అనంతరం నిందితున్ని డోన్ కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఈకేసును చేధించడంలో పనిచేసిన పోలీస్‌సిబ్బంది సుబ్బరాయుడు, గురుబాబు, రఘు, గిరి, తదితరులను సిఐ అభినందించారు.

# కార్మిక సమస్యలు పరిష్కరించేంతవరకు అండగా ఉంటాం

-మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



**బేతంచెర్ల, జూన్ 3, ప్రభాతవార్తః** పాణ్యం సిమెంట్ ప్యాక్టరీ కార్మికుల సమస్యలను పరిష్కరించేంతవరకు అండగా ఉంటామని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. మంగళవారం సమస్యలు పరిష్కరించాలని దీక్షలు చేపట్టిన కార్మికులకు ఆమె టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి సంఘీభావం తెలిపారు. ఈసందర ్బంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చేందుకు యాజమాన్యం దిగిరావాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం ప్యాక్టరీ కార్యకలాపాలను ప్రారంభించిన అన్నిరకాల కార్మికుల హక్కులను చట్టబద్ధంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం దిగివచ్చేంత వరకు కార్మికులు చేసే నిరసన కార్యక్రమాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అవసరమైతే ప్యాక్టరీ యాజమాన్యం దిగిరాకపోతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్మిక సమస్య పరిష్కరించేందుకు కృషిచేస్తామని ఆమె అన్నారు. ఆమెతో పాటు టిడిపి నాయకులు యల్లా నాగయ్య, బుగ్గన ప్రసన్నలక్ష్మి, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, టిడిపి నాయకులు సుభాన్, రాముడు, కార్మిక నాయకులు మోజెష్, రామసుబ ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిఎం మండే హెచ్ ఓ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమీక్షా సమావేశం




**కర్నూల్ హాస్పిటల్ జూన్ 3 ప్రభాతవార్త**
కర్నూలు యూ పి హెచ్ సి లో నిర్వహించిన ఆశా సమీక్షా సమావేశము నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శాంతికళ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆశా డే కు సంబందించిన ఎజెండా అంశాలలో బాగంగా, ఆశా యాప్ నందు అర్హులైన దంపతుల సేవలు , ఐరన్ మాత్రల పంపిణీ , విటమిన్ ఎ ద్రావణ పంపిణీ , నవజాత శిశు సేవల వివరాలను క్రమం తప్పక అప్లోడ్ చేయాలని సీసనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ , డయేరియా మొదలైన వాటి గురించి అవగాహన కల్పించాలని గర్భవతులకు 4 వ నెల నుండి ప్రసవానతరం బిడ్డకు ఒక సం॥ వయస్సు వచ్చు వరకు మాతా శిశు ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కొరకు 01244451660 నెంబర్ నుండి వచ్చు కిల్కారి మేసేజ్ ల గురించి అవగాహన కల్పించాలని పట్టణ ఆరోగ్య కేంద్రం నందలి ఉచిత ఆరోగ్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించి, వారు ఓ. పి సేవలకోరకు వచ్చేటప్పుడు ఆధార్ నెంబర్, మరియు ఫోన్ నెంబర్ తీసుకొని వచ్చేటట్లు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అసంక్రమిత వ్యాధుల పై సర్వే త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డిఎం అండ్ హెచ్ ఓ శాంతి కళ డిపిఎమ్ఓ, డాక్టర్ ఉమా , డెమో శ్రీనివాసులు శెట్టి, డిపిఓ విజయ రాజు , వైద్యాదికారి డాక్టర్. తేజశ్రీ , డిప్యూటీ డెమో చంద్రసేకర రెడ్డి , ఆరోగ్య విద్యా భోదకురాలు పద్మావతి , ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.